


## * సూళ్లూరుపేట హోటల్ యజమాని ఆత్మహత్య: రోడ్డుమీద మరోశవం
## * నెహ్రూపండితుని వర్ధంతి సభలు
## * విడవలూరు ఓల్డు స్టూడెంట్సువుత్సవం
## * చిల్లర అగ్నిప్రమాదాలు: నష్టాలు

### సూళ్లూరుపేట వార్తలు

సూళ్లూరుపేటలో ఎందువల్లనో ఆత్మహత్యలు, దావులు ఎక్కువ. గతవారం పదికాలాలపాటు వర్ధిల్లగా వుండవలసిన యువదంపతులు ప్రాణత్యాగం చేసుకోదలచినారు.

ఈ వారంలో, మే 26 తేదీ పగలు వెల్‌కమ్‌హోటల్ ప్రొప్రయిటరు నారాయణ నాయర్ తన హోటల్ భవనంలోనే ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం సర్వర్లు పోలీసుకు రిపోర్టు చేయగా, పోలీస్ పంచాయతీ, శవపరీక్ష జరిపించింది. నాయర్‌కు తన వారెవ్వరూ లేరు కాబట్టి అతని మిత్రులు, సర్వర్లు 27 తేది అంత్యక్రియలు జరిపారు. నాయర్ ఆత్మహత్యకు కారణమేమిటో తెలియుట లేదు. ఇరవైపిల్ల క్రితం సర్వర్‌గా వచ్చిన నారాయణ నాయర్, రెండు మూడేళ్ల నిమ్మట హోటల్ ఓనర్తై చక్కగా నిర్వహించుచుండినాడు.

' ' '

26 తేది చెంగాళమ్మ ఆలయానికి దక్షిణంగా రోడ్డుమీద చెట్టుక్రింద 30 ఏండ్ల పురుషుని శవం పడివుండినది. ఇతను తమిళుడు. పోలీస్ శవపరీక్ష జరిపించింది.

ఈ విధమైన దావులు గత సంవత్సరం రెండుమూడు వుండినవి. వీటికి కారణం తెలియదు. 26 తేది ఒక్కసారి రెండు దావువార్తలు విన్న పౌరులకు సాయంకాలమైతే ఆలయానికి పోవాలన్నా, హోటల్ వద్దకు పోవాలన్నా భయంగా వున్నది.

—మా. వి.

' ' '

పేదవిద్యార్థుల సహాయార్థం కుమారి ఆర్. విద్యశ్రీ గత 21 తేది నృత్యప్రదర్శనం యిచ్చింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్‌శెట్టి ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహిస్తూ, విద్యశ్రీ కళాప్రదర్శనను, వుపకారబుద్ధిని ప్రశంసిస్తూ మాట్లాడారు. కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

—డి. వి. సుబ్రహ్మణ్యం

### జవహర్ వర్ధంతి

నవభారతనిర్మాత, భారతప్రజల ఆశాజ్యోతి అయిన స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి పెక్కు గ్రామాలలో జరిగింది.

కలికవాయి బిట్రగుంట యువకులు శ్రీ కనుమూరి గోపాలకృష్ణంరాజు అధ్యక్షతన సమావేశమై కీర్తిశేషులైన పండితజీకి శ్రద్ధాంజలి ఘటించారు. న్యాయవాది శ్రీ బిమ్మరి నరసింహారావు మాట్లాడుతూ గాంధీజీకి నిజమైన వారసుడు నెహ్రూ అన్నారు. శ్రీ దేవులపల్లి రామకృష్ణయ్యగారు కూడా ప్రసంగించారు. నెహ్రూ ఆత్మశాంతికి

—కొరవ 11 వ పేజీలో

## ఒంగోలు కాలేజి కమిటీకార్యదర్శి రాజీనామా

ఒంగోలు శ్రీ సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల కమిటీ కార్యదర్శి డాక్టరు జి. రామచార్యగారు రాజీనామాయిచ్చినట్లు, వారి రాజీనామాను కమిటీ యింకా ఆమోదించలేదని తెలుస్తున్నది.

వీరి రాజీనామాకు కారణమేమిటో తెలియదు. కళాశాలఅభివృద్ధికికృషిచేస్తూ, దానిని ఇంకా అభివృద్ధికి తీసుకరావాలనే ఆసక్తిగల వ్యక్తులలో డాక్టరు రామచార్యగారు ముఖ్యులు.

—మా. వి.


## హిమగిరి తైలం

మెంటవేడిమి తగ్గించగల శక్తి గలది. మెదడు, నేత్రములకు, చలువనిచ్చి శిరోజములను పెంపొందింపచేయును.

కన్నడ, కేరళ, తమిళ, ఆంధ్ర దేశములలో అనేక సంవత్సరములుగా ప్రఖ్యాతి బడసినది.

అన్నిషాపులలో దొరకును.

RATAN MISRI
DEPOT,
Mallikarjunappa St.,
Avenue Road Cross,
BANGALORE-2.






28 తేది కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య దంపతులు తోటపల్లిగూడూరుకుపోయి, ఇటీవలే వివాహమైన శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి కుమార్తె దంపతులను ఆశీర్వదించి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన సందర్భంలో, కోదండరామరెడ్డి గారి కుటుంబంతో తీయించుకున్న చిత్రం. ఎడమనుండి కుడికి వరుసవారిగా దంపతులు: వంగల్లు కోదండ రామరెడ్డి—కాంతమ్మ; సంజీవయ్య—వారినరీమణి; నూత్నదంపతులు పూనూరు బాపిరెడ్డి—సుభాషిణి; మాగుంట కోదండ రామరెడ్డి—అనసూయ; వంగల్లు రంగారెడ్డి—రేణుకగారలు. (ఫోటో : ఎతిరాజ్)

# నెల్లూరులో శ్రీ సంజీవయ్య కార్మిక సమ్మేళనలు,సభలు,సన్మానాలు

నెల్లూరుకు యేమంత్రిగారు వచ్చినా రాకమొదలు పోకవరకు జిల్లాసరిహద్దుల దాక ఆయన్ను అంటిపెట్టుకొని వర్లేలమ్మట పర్యటన కార్యక్రమాల్లో తిరుగుతూ సభాలోలురై సంచరించే నాయకులు యీ సంజీవయ్యగారి పర్యటనలో సైతం పూలమాలలువేసి, చేతులు గలిపి, సభలు ఏర్పాటు చేసారుగాని అంత కలిమిడిగా వుండలేకపోయారు. ఈ పర్యటనలో తొలినుంచి తుదిదాక శ్రీ సంజీవయ్యను అంటిపెట్టుకొని ఆ కార్యక్రమాలలో నిమగ్నులైనవ్యక్తి శ్రీ జి. సి. కొండయ్యగారు. శ్రీ సంజీవయ్యకు ప్రముఖంగా స్వాగతం చెప్పి, సాదరపూర్వకంగా సత్కారాలు యేర్పాటు చేసింది శ్రీయుతులు రేబాల



దశరథరామరెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, గూడూరులో పొన్నలూరు వీరరాఘవరెడ్డి ప్రభృతులు. ఇది నెల్లూరు కాంగ్రెస్ రాజకీయ వియత్పథంలో సాగిపోతున్న విభేద వికేంద్రీకరణ వైఖరులకు సూచన అని కొందరికి అన్పించకపోలేదు. ఈ పూర్వాపరాలతో వూహించుకుంటే శ్రీ సంజీవయ్య పర్యటన వ్యవహారాలు మరింత సుబోధకమవుతాయి.

### లేబర్ సభ

27 తేది శ్రీ సంజీవయ్య మొదట పొల్గొన్న పెద్దసభ — నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకులో నెల్లూరు జాతీయ ట్రేడ్‌యూనియన్‌ల సమాఖ్య తరపున, ఆ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినసభ. వక్త

—కొరవ 12-వ పేజీలో


31-5-65 నుండి అమ్మకానికి విడుదలచేశాం

నిర్మల
DELUXE
కాఫీపొడి

ప్రతి పేకెట్టుమీద పొడి తయారుకాబడిన తేదీస్టాంపు వుండును
తడవకు వారం రోజులకు చాలినపొడి మాత్రమే కొనండి
మా షెడ్డుమీద 15 పైసలకే 'డీలక్సు' కాఫీ రుచిచూడండి.



అగ్నిప్రమాదానంతరం శ్మశానరూపంలోవున్న సంగంగ్రామదృశ్యం. (ఫోటో: ఎతిరాజ్)

# అగ్నిగుండమైన సంగం!

## 435 కుటుంబాల దయనీయ స్థితి

సంగం, మే 29 : ఆరోజు ఎండ ఎందుకంతగా మండిసిదాస్తున్నదో యెవరూ వూహించలేకపోయారు. గాలి ఎందుకంతగా ఉమని సుళ్లుతిరుగుతూ, యిసుక తుఫాన్లురేపుతూ, వడదెబ్బకొడ్తూ వీస్తున్నదో యెవరికీ అర్థంకాలేదు. మధ్యాహ్నం 12 గంటలు దాటింది. ఎండకు పిడచగట్టుకొనిపోయిందికాలం. 12-15అయింది. అమాయకపల్లెవాసులారాపాటువస్తూ, వున్న కొటనే స్వేదోదకంతో స్నానమాడుతూ సొమ్మసిల్లి విశ్రాంతి తీసుకొంటున్నారు, చెట్లక్రింద-పూరిళ్లలో-పందళ్లలో.


ఎవరో బస్‌ప్రయాణీకుడు బీడీముక్కో, సిగరెట్‌ముక్కో కాల్చి పడేసినట్లున్నారు. అది చిన్నగా రాజుకొని మంటగా నేలమీద పాముప్రాకినట్లు ప్రాకి బస్‌స్టాండు దగ్గర వొక పూరిల్లు మీద పడి భగ్గుమంది. క్షణంలో భయంకరమైన జ్వాలగామారి నాలుకలు చాచింది. పొగలెగసాయి, సెగలెగబ్రాకాయి. ప్రక్కనే పెన్నలో ఉండేవతలు నిద్రిస్తున్నాయి. వాయుదేవుడు వీరవిహారం చేస్తున్నాడు. అగ్నిదేవుడు స్వైరుడైపోయాడు. పట్టపగ్గాలు లేకుండాపోయింది. వాయువరసలేకుండా వీచేగాలి తాకిడికి అగ్నిజ్వాలలు తెగపడిపోతూ ఒకజ్వాలాతోరణమైపోయింది వాతావరణమంతా. మరుక్షణంలో సంగం సంగమంతా అగ్నిగుండమైపోయింది. అంతే, సొక్కి సొమ్మసిల్లి మాగన్నుగా నిద్రిస్తూ సేదతీర్చుకొంటుండిన సంగం గ్రామీణుల గుండెలు అగ్నివర్షాలైపోయాయి. దిక్కుతోచని స్థితిలో స్త్రీలు, పురుషులు, వృద్ధులు, పిల్లలు, పెద్దల నిస్సహాయనిర్వేదనలు, రోదనలు, ఆర్తనాదాలు, ఆక్రందనలు—ఆ అగ్నివీచికల రొదలలో విన్పించలేదైనా విన్పించలేదు; వాళ్లకళ్లల్లో నిల్చిన కన్నీరు కన్పించలేదైనా కన్పించలేదు; ఆ అశ్రుబిందువులు మరుక్షణమే ఆ సెగల భుగలకు ఆవిరైపోయాయి.

**మా ప్రత్యేక విలేఖరి కథనం**

బస్‌స్టాండువద్దలేచిన అగ్నిశిఖలు గాలికి కత్తిరించుకొనిపోయి చెల్లాచెదరై తూర్పు దక్షిణ దిశలకు విసిరివేయబడి తూర్పున మాదిగవాడవరకువెళ్లి కనుచూపుమేర దట్టంగా అగ్నిమేఘాలు ఆవరించిపోయాయి. ముప్పావుగంటలో మొత్తం పూరిళ్లన్నీ మసిఅయిపోయాయి. బూడిద మిగిలింది, మొండిగోడలు మిగిలాయి. ఒక గంటలో వొక ప్రళయ, శ్మశానభయానకదృశ్యం కళ్లముందునిల్చింది. కట్టుగుడ్డలతో బయటబడ్డ దైన్యదేహాలుమాత్రంమిగిలాయి. పేదా, సాదా కష్టించి సమకూర్చుకున్న స్వల్ప వస్తు సముదాయమూ సర్వనాశనమైపోయింది.

ఆ వడ్డెవాళ్లకు వొకటి రెండు సంవత్సరాలక్రితం చెరువు సమీపాన తలా 40 సెంట్లు భూమి ఇవ్వబడింది. ఆ భూమికి మరమ్మత్తులు చేసి, గుంటలుపూడ్చి, సాగుకు లాయకీచేసుకొని యీ సంవత్సరమే పంట పండించుకొని తమయిళ్లల్లో భద్రపర్చుకొన్న పిడికెడు ధాన్యమూ పరశురామప్రీతి అయిపోయింది. సాలెవాళ్లు-ఇటీవల అమెరికా ఎగుమతి చేనేతగుడ్డలు నేసుకొంటూ సంపాదించిన కాసిదబ్బులతో సమకూర్చుకొన్న ఉప్పూ పప్పూ తూవత్తూ బూడిదైపోయింది. తమ ఏకైక జీవనాధారాలైన మగ్గాలు మసైపోయాయి, నూలు మసైపోయింది, నేసుకొన్న గుడ్డలు నేలపాలైపోయాయి. ముస్లింలు వ్యాపారసాహారాలు చేసుకొని సంపాదించుకున్న సర్వస్వమూ అగ్నికి ఆహుతైపోయింది. వ్యాపారంచేసుకొంటుండే బాడుగలాంతర్లు, పెట్రొమాక్సులైట్లు కమిలి బొగ్గులైపో

—కొరవ 6 వ పేజీలో



ఎడమప్రక్కచిత్రం: అగ్నిప్రమాదానంతరం మొండిగోడలతో, మనుష్య సంచారంలేకుండా, నిర్జీవంగావున్న సంగం గ్రామవీధి. కుడిప్రక్కచిత్రం: ఇల్లువాకిలీలేని చెట్టుక్రింద, చింపిపేలిక. ఆచ్ఛాదనలోవున్న ఒక నిరుపేద కుటుంబ దైన్య దయనీయస్థితి. (ఫోటో: ఎతిరాజ్.)


## The Nedurumalli Balakrishna Reddi SCIENCE & ARTS COLLEGE

VIDYANAGAR, VAKADU

Nellore Dt. (A. P.)

ANNOUNCEMENT.

The Nedurumalli Balakrishna Reddy Science and Arts College, Vakadu, Nellore Dt., (under the auspices of the Harijan Vidyardhi Udharaka Sangham, in its sacred mission of service to the under-privileged) will begin functioning from the academic year 1965-66, for both boys and girls. The College is affiliated to Sri Venkateswara University. The following groups are offered for the Pre-University Course:

1. Mathematics and Physical Sciences.
2. Biological Sciences and Physical Sciences.
3. Economics and Civics and a related subject.

Application Forms for admission and copies of Prospectus can be had from the office of the SECRETARY, The Nedurumalli Balakrishna Reddy Science and Arts College, Vakadu, Nellore Dt., on payment of Rs. 3/-. Admission is open to all communities, and to both boys and girls. The application forms, duly filled, must reach the under-signed by 20th June.

Applicants belonging to the Scheduled Castes and other Backward classes and those who are economically poor are eligible for the award of Scholarships, either Central or State. Every Harijan student is given full fee concession. Every poor student of the backward classes, Muslims, and lady students are admitted at half the rates of fee on production of certificate of income in the prescribed form from a Revenue Officer not below the rank of a Deputy Tahsildar or any Gazetted Officer that his parent's income is less than Rs. 1,500/- an year. For the deserving students, there are also Merit Scholarships.

Eventually to develop into a RESIDENTIAL COLLEGE FOR MEN AND WOMEN, the College now maintains hostels, on a modest scale, with limited accomodation. Buses to Vakadu are available at frequent intervals. Absolutely poor and helpless students who secured high marks in the S. S. L. C. will be provided with free lodging and boarding. It is the fond hope of the founders that this institution will soon grow into a City of Learning, "Vidyanagar", and build highest traditions of knowledge and culture, at the sacred precincts of a Holy Hill by the side of the river, Suvarnamukhi, with scenic beauty all around. This college, along the same pattern of other institutions at Vakadu, founded and directed by Sri N. Balakrishna Reddy, shall continue to serve the cause of the Nation by shaping the careers of the young people on noble ideals of Mahatma Gandhi and Jawaharlal Nehru.

Vakadu, 8-6-65

—N. JANARDANA REDDY.
Secretary, The College Trust.



గ్రాము : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

## ⁘ రెడ్డీస్ కాఫీపొడి
## ⁘ భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

**పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని**

ట్రంకురోడ్డు—కావలి

